SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 152 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 21-08-2026


### 2027 ఎన్నికలే లక్ష్యం.. బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!



2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన

గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్

### జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగం: అమెరికా రాయబారి కీలక వ్యాఖ్య



- జమ్మూకశ్మీర్ భారత్‌లో కీలక భాగం అన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో పర్యటిస్తున్న యూఎస్ ప్రతినిధి
- భద్రత మెరుగుపడింది, ప్రయాణ ఆంక్షలు సడలించాలన్న రాయబారి

### బలూచిస్థాన్‌లో పాక్ దాడులు.. జోక్యం చేసుకోవాలంటూ ట్రంప్‌కు బలోచ్ నేతల లేఖ



30 మందికి పైగా పౌరులు మరణించారని ట్రంప్‌కు బలోచ్ అమెరికన్ కాంగ్రెస్ లేఖ

దాడుల్లో అమెరికా ఆయుధాలు వాడారా? అని విచారించాలని విజ్ఞప్తి

## ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

### రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ

- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా
- ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేంది
- రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయి




అమరావతి: కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2 లో

## పెట్టుబడులే లక్ష్యం.. సీఎం రేవంత్ 10 రోజుల విదేశీ పర్యటన

### యూకే, అమెరికాలో పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన లక్ష్యం

- ప్రఖ్యాత వర్సిటీలు, గ్లోబల్ సీఈవోలతో సమావేశాలు
- లండన్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహానికి హాజరు
- ఢిల్లీ సీడబ్ల్యూసీ భేటీ అనంతరం పయనం



హైదరాబాద్: తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, విద్యా రంగంలో అంతర్జాతీయ భాగస్వామ్యాలు కుదుర్చుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. నేటి నుంచి (ఆగస్టు 20) ఆయన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), మిగతా 2 లో



### కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ

దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే

ప్రముఖ విద్యాసంస్థలన్నీ ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణ

కేంద్రం నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపై నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శ

## వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు రూ.200 కోట్ల పరిహారం

### ఏడు పునరావాస కాలనీల్లో వేగంగా మౌలిక వసతుల కల్పన

- వెలిగొండ నిర్వాసితులకు సీఎం చంద్రబాబు భరోసా.. మరో రూ.200 కోట్ల పరిహారం విడుదల
- బాధితులకు శాసనసభ ప్రాంగణంలో చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- ఇప్పటివరకు నిర్వాసిత కుటుంబాలకు మొత్తం రూ.518 కోట్లు చెల్లింపు
- త్యాగాలు చేసిన నిర్వాసితులకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి హామీ



అమరావతి: దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభానికి సమీపిస్తున్న వేళ, ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇప్పటికే పలు దఫాలుగా పరిహారం అందించిన ప్రభుత్వం, మిగతా 2 లో



### 37 డిగ్రీ కాలేజీలకు కొత్త భవనాలు.. 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు

- రాష్ట్రంలో 37 డిగ్రీ కళాశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తామన్న మంత్రి
- 175 నియోజకవర్గాల్లో మోడల్ గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రణాళిక
- ఆళ్లగడ్డ కాలేజీకి కొత్త భవనం, కడప లైబ్రరీ 9 నెలల్లో పూర్తి చేస్తామని హామీ
- అమరావతిలో ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటుకు సన్నాహాలు

అమరావతి: రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇందులో



### ఒక పార్టీ మొత్తం అసెంబ్లీని బహిష్కరించడం నా రాజకీయ జీవితంలో చూడలేదు: చంద్రబాబు

- ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా చర్చిస్తేనే విలువ ఉంటుందన్న చంద్రబాబు
- వైసీపీ నేతలు అసెంబ్లీకి రాకుండా తప్పించుకోవడం వింతగా ఉందని వ్యాఖ్య
- జగన్ కు రాజకీయాలు అవసరమా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందన్న సీఎం

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

- గీత కార్మికులకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన
- వారి కోసం ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్ల పెంచుతామన్న సీఎం
- కేసీఆర్ సర్కార్ పిల్లల చదువులను విస్మరించిందని విమర్శలు
- హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. మిగతా 2 లో



### 22ఏ భూ బాధితులకు అండగా బీఆర్ఎస్

- తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూ బాధితులతో సమావేశం
- ప్రభుత్వం కుట్రతో భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చుతుంది
- కష్టాల్లో ఉన్న వారికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది
- మంచి మాటతో ప్రభుత్వం వినక పోతే ఎలాంటి పోరాటానికి అయినా సిద్ధం
- ముఖ్యమంత్రి,పొంగులేటికి రియల్ ఎస్టేట్ బాగా తెలిసి,బీఆర్ఎస్ నాయకులకు పోరాటాలు

### భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు

- టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో
- పెంచిన టికెట్ వసూళ్లలో 20% సంక్షేమానికి కేటాయింపు
- టీజీఎఫ్‌డీసీ, సినీ కార్మికుల ఫెడరేషన్‌కు ఈ మొత్తం
- నిర్మాతలు ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని ఆదేశం
- 'పెద్ది', 'రాజాసాబ్' వంటి భారీ చిత్రాలకు ఈ నిబంధన వర్తింపు

# హంద్రీ నదికి నీటిని విడుదల చేయాలి

18 గ్రామాల తాగునీటి సమస్య పరిష్కరించాలి

68 చెరువుల ప్రాజెక్టుకు నీరు ఇవ్వాలి

కలెక్టర్‌కు కేపియస్ అధినేత శ్రీహర్ష విజ్ఞప్తి



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్):** కోడుమూరు, కల్లూరు మండలాల్లో హంద్రీ నది పరివాహక ప్రాంతంలోని 18 గ్రామాల్లో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) నుంచి లద్దగిరి సమీపంలోని స్లూయిస్ ద్వారా హంద్రీ నదికి నీటిని విడుదల చేయాలని కేపీఎస్ అధినేత ఎం.శ్రీహర్ష కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరికి ఎం.శ్రీహర్ష లేఖ రాశారు. ఎల్‌నినో ప్రభావంతో కర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొని, ముఖ్యంగా కోడుమూరు, పాణ్యం నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని శ్రీహర్ష పేర్కొన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ఈ ప్రాంతానికి జీవనాడిగా ఉందని, ఆగస్టు 12 నుంచి కాలువలో నీటి ప్రవాహం కొనసాగుతుండగా సుమారు 3,050 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోందని తెలిపారు. కర్నూలు జిల్లాకు హంద్రీనీవా ప్రవాహంలో దాదాపు 30 శాతం వాటా ఉన్నప్పటికీ, జిల్లాలోని స్లూయిస్‌లను మూసివేసి ఇతర జిల్లాలకు నీటిని తరలిస్తున్నారని, దీంతో కర్నూలు జిల్లా గ్రామాలకు తాగునీటి అవసరాలు తీరడం లేదని పేర్కొన్నారు. లద్దగిరి సమీపంలోని స్లూయిస్‌ను తెరిచి హంద్రీ నదిలోకి నీటిని విడుదల చేయాలని ప్రజలు, సంఘాలు, మేధావులు ఇప్పటికే అధికారులను కోరినట్లు తెలిపారు. తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు బోరు బావుల రీచార్జ్, భూగర్భ జలాల అభివృద్ధి కోసం లద్దగిరి స్లూయిస్ ద్వారా హంద్రీ నదికి కనీసం 150 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని శ్రీహర్ష కోరారు. అలాగే 68 చెరువుల ప్రాజెక్టుకు రోజుకు 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇది అదనపు నీటి కోరిక కాదని, కర్నూలు జిల్లాకు రావాల్సిన న్యాయమైన వాటా అని పేర్కొన్నారు. తాగునీటి సమస్య కారణంగా కోడుమూరు, పాణ్యం ప్రాంతంలోని గ్రామాల ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి తాత్కాలికంగా కర్నూలుకు వలస వెళ్తున్న పరిస్థితి నెలకొందని శ్రీహర్ష తెలిపారు. సమస్యపై ప్రభుత్వానికి తక్షణమే నివేదించి, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులను ఆదేశించి లద్దగిరి స్లూయిస్ ద్వారా హంద్రీ నదికి, 68 చెరువుల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని శ్రీహర్ష కోరారు.

# వాహనదారుల భద్రతే ఇండియన్ ఆయిల్ కు ముఖ్యం

సర్వో ఆయిల్ తో ఇంజన్లు సురక్షితం

వాహనదారుల భద్రతే ఇండియన్ ఆయిల్ కు ముఖ్యం

సర్వో ఆయిల్ రాయలసీమ రీజినల్ మేనేజర్ సురేంద్ర

**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్) :** వాహనదారులు తమ వాహనాలకు సర్వో ఆయిల్స్ వాడకంతో వాహన ఇంజన్లు సురక్షితంగా ఉంటాయని సర్వో ఆయిల్స్ రాయలసీమ రీజినల్ మేనేజర్ సురేంద్ర చెప్పారు. వాహనదారుల భద్రతే ఇండియన్ ఆయిల్ సంస్థ కు ముఖ్యమని అన్నారు. గురువారం కర్నూలులో భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్స్ ఓ హోటల్లో నిర్వహించిన రీసెల్లర్ మీట్ లో ఆయన పాల్గొని వాహన వినియోగదారులు, రీసెల్లర్లతో మాట్లాడారు. ఆధునాతన టెక్నాలజీతో ఇండియన్ ఆయిల్స్ ఆధ్వర్యంలో సర్వో లూబ్రికేంట్స్ సరికొత్త టెక్నాలజీతో కూడిన ఇంజన్ ఆయిల్స్ ను ప్రవేశపెట్టిందని చెప్పారు. సర్వో ఇంజన్ ఆయిల్ వాడకం వల్ల వాహనదారుల ఇంజన్లు సురక్షితంగా ఉండడంతో పాటు అత్యధిక కాలం మన్నికగా ఉంటాయని అన్నారు. సర్వో నూతనంగా ప్రవేశపెట్టిన హైపర్ సిరీస్ ఇంజన్ ఆయిల్స్ వాడకంతో అధిక మైలేజీ కూడా వస్తుందన్నారు .వాహన వినియోగదారులు చౌక ధరకు లభించే క్వాలిటీ లేని ఇంజన్ ఆయిల్ వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ ఆయిల్ కు వాహనదారుల భద్రతే ముఖ్యమని స్పష్టం చేశారు. మిగతా ఇంజన్ ఆయిల్ కన్నా సర్వో ఇంజన్ ఆయిల్స్ అధిక శాతం నాణ్యంగా ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు, వాహన వినియోగదారులందరూ తమ మోటారు వాహనాలు, కార్లు, కమర్షియల్ పెద్ద వాహనాలకు సర్వో ఇంజన్ ఆయిల్ వాడకంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. సర్వో హైపర్ సిరీస్ ఇంజన్ ఆయిల్ ఆధునిక టెక్నాలజీతో తయారు చేయబడిన ఫుల్ సింథటిక్ ఇంజన్ ఆయిల్ అని అన్నారు. ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణ రీజినల్ హెడ్ అమర్ కుమార్ బలవంతరాయ్ తో పాటు కర్నూలు మేనేజింగ్ పార్ట్నర్ గోపాల కృష్ణారెడ్డి తదితర సర్వో ఆయిల్ రీసెల్లర్లు పాల్గొన్నారు.




# రెరా అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనొద్దు

ప్రాజెక్టు రెరాలో నమోదైందో లేదో పరిశీలించాలి

డెవలపర్లు నిబంధనలు తప్పక పాటించాలి

కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలి : రెరా చైర్మన్ శివారెడ్డి




**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్) :** రెరా అనుమతి, నమోదు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) చైర్మన్ శివారెడ్డి సూచించారు. బుధవారం కర్నూలులోని హోటల్ కె. ఫార్చ్యూన్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కర్నూలు, అనంతపురం జిల్లాలకు చెందిన డెవలపర్లు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెరా నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు, కొనుగోలుదారుల హక్కులపై శివారెడ్డి అవగాహన కల్పించారు. రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు కొనుగోలుదారుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు రెరా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు ఏపీ రెరాలో తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని నిర్మాణదారులు, డెవలపర్లు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. ప్లాట్లు లేదా ఇతర రియల్ ఎస్టేట్ ఆస్తులు కొనుగోలు చేసే ముందు సంబంధిత ప్రాజెక్టుకు రెరా నమోదు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కొనుగోలుదారులకు సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రాజెక్టులనే ఎంపిక చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను నివారించవచ్చన్నారు. రియల్ ఎస్టేట్ చట్టాలు, నిబంధనలు, ప్రాజెక్టుల నమోదు, కొనుగోలుదారుల హక్కులపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్నట్లు శివారెడ్డి తెలిపారు.






## డిజిటల్ చెల్లింపులతో విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

విద్యుత్ ఏఈ వినయ్



**ప్యాపిలి, ఆగస్టు 20 (సీమ కిరణం న్యూస్):** విద్యుత్ వినియోగదారులు తమ బిల్లులను సులభంగా, వేగంగా చెల్లించేందుకు ఏపీ ఎస్పీ డీసీ ఎల్ పలు డిజిటల్ చెల్లింపు మార్గాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యుత్ బిల్లులను ఇంటి వద్ద నుంచే చెల్లించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఏఈ వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ వినయ్ మాట్లాడుతూ.వినియోగదారులు బిల్లుపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌ల ద్వారా బిల్లు చెల్లించవచ్చు. అలాగే ప్లే స్టోర్ నుంచి సౌత్ పవర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బిల్లులు చెల్లించుకునే అవకాశం ఉంది.అదేవిధంగా ఖజూంజూఎఃశ్రీ.అఅ వెబ్‌సైట్ ద్వారా బిల్ పేమెంట్, సర్వీస్ నంబర్ నమోదు, బిల్లు వివరాల పరిశీలన, చెల్లింపు రసీదు పొందడం వంటి సేవలను వినియోగించుకోవచ్చని అధికారులు సూచించారు. వినియోగదారులకు బిల్లు సంబంధిత సమాచారం కోసం వాట్సాప్ సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించడం వల్ల విద్యుత్ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమయం ఆదా అవుతుందని, 24 గంటలూ సేవలను వినియోగించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. చెల్లింపులు చేసిన అనంతరం రసీదును భద్రపరుచుకోవాలని, విద్యుత్ బిల్లు చెల్లింపుల కోసం అధికారిక యాప్‌లు, వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

## ఐవీ ఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించాలి



ఎంపీడీవో శ్రీనివాసరావు

**ప్యాపిలి ఆగస్టు 20 (సీమ కిరణం న్యూస్):** పింఛన్ల పంపిణీ ప్రక్రియపై ప్రజలకు సానుకూల అవగాహన కల్పించేందుకు గురువారం సంబంధిత అధికారులతో ఎంపీడీవో శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు.సమావేశం లో ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పింఛనుదారులకు ఐవీ ఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ వస్తాయని, అందులో అడిగే ప్రశ్నలకు సరైన సమాచారంతో సానుకూలంగా సమాధానం ఇచ్చేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పింఛన్లకు సంబంధించిన సేవలు, పంపిణీ ప్రక్రియపై లబ్ధిదారులకు పూర్తి స్పష్టత కల్పించాలని, అపోహలు, అనుమానాలకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పింఛనుదారులు ఐవీ ఆర్ఎస్ కాల్స్‌కు స్పందించే సమయంలో వాస్తవ సమాచారాన్ని అందించి సహకరించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ అభివృద్ధి అధికారి శివ కుమార్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యకు ప్రాధాన్యం పాఠశాలల్లో వసతుల కొరత





**ప్యాపిలి, ఆగస్టు 20 (సీమ కిరణం న్యూస్):** ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో విద్యార్థులకు కనీస వసతులు అందని పరిస్థితి నెలకొంది. ప్యాపిలి మండలం చిన్న పూదిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పాఠశాలలోని డ్రమ్ముల్లో ఉన్న నీటితోనే విద్యార్థులు ప్లేట్లు శుభ్రం చేసుకోవడంతో పాటు అదే నీటిని తాగాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. చిన్న పూదిల్లా పాఠశాలలో తక్షణమే పరిశుభ్రమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

## కక్షలు, గొడవలకు దూరంగా ప్రశాంతంగా జీవించాలి

ఎస్సై నాగార్జున





**ప్యాపిలి, ఆగస్టు 20 (సీమ కిరణం న్యూస్):** గ్రామాల్లో ప్రజలు కక్షలు, గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా జీవించాలని ఎస్సై నాగార్జున సూచించారు. ప్యాపిలి మండలం ఏనుగుమర్రి, మెట్టుపల్లి గ్రామాల్లో గురువారం గ్రామ ప్రజలతో ఎస్సై నాగార్జున వారి సిబ్బందితో కలిసి సమావేశాలు నిర్వహించిన ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున మాట్లాడుతూ చిన్నచిన్న విషయాలకు గొడవలకు దిగకుండా పరస్పరం సఖ్యతతో మెలగాలని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి కక్షలు, వివాదాలకు తావులేకుండా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఎస్సై నాగార్జున పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు శ్రీనివాసులు,మురళి కృష్ణ పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు హౌసింగ్ సౌకర్యం కల్పించాలి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**అమరావతి, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్):** అమరావతి వెలగపూడిలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల జీరో అవర్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా నిలిచే జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజా సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే కీలక బాధ్యతను నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసే ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా విలేఖరులలో అధిక శాతం మంది అత్యల్ప వేతనాలతో పని చేస్తున్నారని, సొంత ఇల్లు నిర్మించుకోవడం వారికి పెద్ద సవాల్‌గా మారిందని తెలిపారు. జర్నలిస్టుల వృత్తిలో స్థిరత్వం, నిర్దిష్టమైన పని వేళలు లేకపోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్డులు, గృహ నిర్మాణ పథకాలు వంటి ప్రోత్సాహకాలు జర్నలిస్టుల కుటుంబాలకు సామాజిక భద్రతను కల్పిస్తాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో జర్నలిస్టు కాలనీలు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి వర్గాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారి అభ్యున్నతి కోసం కృషి చేసే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు గృహ సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో జి.ఓ. నెం. 67, 107లను తీసుకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ జీవోలను అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదంటే గృహ సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సభ ద్వారా కోరారు.

## మద్దిలేటి స్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా కిస్టిపాడు చంద్ర





Revenue (Endowments) Department – Constitution of Non-Hereditary Board of Trustees to Sri Maddileti Narasimha Swamy Devasthanam, R.S.Rangapuram (V), Bethamcherla (M), Nandyal District– Orders –Issued.

REVENUE (ENDOWMENTS.II) DEPARTMENT

G.O.RT.No. 1482 Dated: 20-08-2026

Read the following:

1. G.O.Rt.No.859, Revenue (Endts-II), Department, Dt:07.08.2025.
2. From the Commissioner of Endowments (FAC), Vijayawada, Lr.No.D1/14025(31)/34/2026, Dated:07.08.2026.

***

ORDER:

In exercise of the powers conferred under Sub-section (1) of Section 15 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, Government hereby constitute Non-Hereditary Board of Trustees to Sri Maddileti Narasimha Swamy Devasthanam, R.S.Rangapuram (V), Bethamcherla (M), Nandyal District with the following members:-

| Sl. No | Name of the Applicant | Proposed Post |
|---|---|---|
| 1 | Sri Vunnam Yella Nagaiah S/o. V.Narayana | Member |
| 2 | Sri Appecherla Mahesh Kumar S/o. A.Ramakrishna | Member |
| 3 | Sri Nidiganti Subramanya Sharma, S/o. Narasimha Sharma | Member |
| 4 | Smt. Javvaja Srilakshmi, W/o. J.Venkateswarulu | Member |
| 5 | Sri Malasani Sesapani S/o. M.Subramanyam | Member |
| 6 | Sri K.P.Bhupal Reddy S/o. Balaswamy | Member |
| 7 | Smt. Lodda Padmavathi W/o. Rama Maddaiah | Member |
| 8 | Smt. Yelakapentla Ramadevi W/o. Y.Chinna Thimmappa | Member |
| 9 | Smt. Chatakonda Rajani W/o. Ch.Om Prakash | Member |
| 10 | Sri Krishtipadu Chandra S/o. K. Keshavulu | Member |
| 11 | Smt. Nainavath Shankri Bai W/o. N.Balaswamy Naik | Member |
| 12 | Smt. Bajantri Thirumalamma W/o. B.Nageswar Rao | Member |
| 13 | Sri Poojari Maddileti Swamy, S/o. P. Venkata Subbaiah, Archaka of the subject temple | Ex-officio member |

Page 1 of 2

**ప్యాపిలి, ఆగస్టు 20 (సీమ కిరణం న్యూస్):** మద్దిలేటి నరసింహ స్వామి ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా ప్యాపిలి మండల జనసేన నాయకులు కిస్టిపాడు చంద్ర ఎన్నికైన సందర్భంగా జనసేన నాయకులు, జనసైనికులు, టీడీపీ నాయకులు , ప్రజలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## శాశ్వత హైకోర్టు బెంచ్ కోసం కర్నూలులో న్యాయవాదుల భారీ ర్యాలీ








**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఏపీ హైకోర్టు సర్క్యూట్ బెంచ్ లేదా మొబైల్ బెంచ్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కోర్టు నుంచి ప్రధాన రహదారి, పాత బస్‌స్టాండ్, కొండారెడ్డి కోట మీదుగా రాజవిహార్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. రాజవిహార్ సర్కిల్ వద్ద న్యాయవాదులు రోడ్డుపై బైఠాయించి రోడ్డురోకో నిర్వహించారు. "సర్క్యూట్ లేదా మొబైల్ హైకోర్టు బెంచ్ వద్దు.. శాశ్వత బెంచ్ మాత్రమే కావాలి" అంటూ నినాదాలు చేశారు. కర్నూలుకు చెందిన ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయవాది, రాయలసీమ అడ్వకేట్స్ జేఏసీ కన్వీనర్ వై. జయరాజు మాట్లాడుతూ.. సర్క్యూట్ లేదా మొబైల్ బెంచ్ ఏర్పాటుపై వస్తున్న వదంతుల నేపథ్యంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, సంకీర్ణ భాగస్వాములు ఇచ్చిన శాశ్వత హైకోర్టు బెంచ్ హామీని ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేయాలని కోరారు. ఆందోళన కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో ప్రయాణికులకు జయరాజు క్షమాపణలు తెలిపారు. ఆందోళనకు సహకరించిన ప్రజలకు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. చంద్రుడు మాట్లాడుతూ.. తమ డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ర్యాలీలో సీనియర్ న్యాయవాదులు ఎ. శివరామయ్య, ఎ.ఆర్.ఎస్. రెడ్డి, సి. నాగేంద్రనాథ్, కపిలేశ్వరయ్యతో పాటు కేడీబీఏస్ కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## డోన్ డీఎస్పీ శ్రీనివాసులకు ఘన సన్మానం



**డోన్ టౌన్, ఆగస్టు 20,(సీమ కిరణం న్యూస్):** ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన సందర్భంగా డోన్ డీఎస్పీ శ్రీనివాసులుని డోన్ రూరల్ సీఐ రాకేష్ ,ఎస్సైలు మమత, రామకృష్ణారెడ్డి మరియు పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు కి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక కావడం డోన్ పోలీస్ శాఖకు గర్వకారణమని సిబ్బంది పేర్కొన్నారు. ఆయనకు మరిన్ని ఉన్నత పురస్కారాలు, విజయాలు దక్కాలని ఆకాంక్షించారు.

## పోచంపల్లిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన అధ్యక్షుల నియామకం



**వెల్దుర్తి, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తి మండలం పోచంపల్లి గ్రామంలోని మాదిగవాడలో గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ అధ్యక్షులను ఏకగ్రీవంగా నియమించారు. వెల్దుర్తి మండల నాయకుడు నాయకంటి గిడ్డయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎస్పీ గ్రామ అధ్యక్షుడిగా కోసనపల్లి సుంకన్న, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా కొమ్ము గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళామండలి రెడ్డిపోగు విజయ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వెల్దుర్తి, కిష్టగిరి గ్రామాల ఇన్‌చార్జ్‌లు, పాముల కుమార్ మాదిగతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంఘం అభివృద్ధికి, మాదిగల హక్కుల సాధనకు కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## డీఎస్పీ పి . శ్రీనివాసులు ను సన్మానించిన డోన్ డాక్టర్ అసోసియేషన్



**డోన్ టౌన్, ఆగస్టు 20,(సీమ కిరణం న్యూస్):** స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని డోన్ డి.ఎస్.పి పి శ్రీనివాసులకు ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన సందర్భంగా గురువారం డోన్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎస్పి కార్యాలయానికి వెళ్లి డి.ఎస్.పి నీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్లు బాలచంద్రారెడ్డి రాజేంద్రప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ మీరు ఎక్కడ విధులు నిర్వహించిన పద్ధతిగా చేస్తారని ఆ విధులు పట్లనే జాతీయ పోలీస్ మెడల్ రావడం చాలా సంతోషకరమన్నారు మరిన్ని అవార్డులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వాసుదేవాచారి, వలి భార్గవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

20 ద్విచక్ర వాహనాలు గుర్తింపు -- జరిమానాలు.. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్



**కర్నూలు క్రైమ్, ఆగస్టు 20, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నుంచి మౌర్య ఇన్ మధ్యలో చైతన్య కళాశాల సమీపంలో గురువారం మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. వీటిలో కొన్ని అధిక సీసీ సామర్థ్యం కలిగిన వాహనాలు కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మైనర్ విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు సూచించారు.




## 19న మార్కెట్లోకి హానర్ 200 లైట్ 5జీ ఇవీ స్పెషిఫికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హానర్ తన హానర్ 200 లైట్ 5జీ ఫోన్ ను ఈ నెల 19న భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇప్పటికే గత జూన్ నెలలో గ్లోబల్ మార్కెట్లలో ఈ ఫోన్ ఆవిష్కరించారు. జూలైలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన హానర్ 200 5జీ, హానర్ 200 ప్రో 5జీ ఫోన్లతో జత కలువనున్నది. అమెజాన్ ద్వారా హానర్ 200 లైట్ 5జీ ఫోన్ల విక్రయాలు జరుగుతాయి.హానర్ 200 లైట్ 5జీ ఫోన్ ఫుల్ హెచ్డీం అమోలెడ్ డిస్ ప్లే, 2000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, 1200 నిట్స్ హై బ్రైట్ నెస్ మోడ్ కలిగి ఉంటుంది. ఈ-బుక్, డార్క్ మోడ్ లకు స్క్రీన్ మద్దతుగా ఉంటుంది. 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ గా వస్తున్న ఈ ఫోన్ లో ర్యామ్ వర్చువల్ గా అదనంగా 8 జీబీ పెంచుకోవచ్చు. సియాన్ లేక్, మిడ్ నైట్ బ్లాక్, స్టారీ బ్లూ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది. 108 మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ రేర్ కెమెరా, 5 మెగా పిక్సెల్ డెప్త్ షూటర్, 2 మెగా పిక్సెల్ మైక్రో షూటర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ కెమరా ఉంటాయి.హానర్ 200 లైట్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ మ్యాజిక్ ఓఎస్ 8 వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. హానర్ 200 లైట్ 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర సుమారు రూ.29,900 (279.99 గ్రేట్ బ్రిటన్ పౌండ్లు) పలుకుతుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ ప్రాసెసర్, 35వాట్ల వైర్డ్ సూపర్ చార్జర్ మద్దతుతో 4500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 6.7 అంగుళాల స్క్రీన్, సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటుంది.

## కదం తొక్కుతున్న మార్కెట్లు




**తొలిసారి 83 వేలపైన సెన్సెక్స్**

**చారిత్రక గరిష్ఠ స్థాయికి సూచీలు**

దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొడుతున్న సెన్సెక్స్ మంగళవారం 83 వేల మైలురాయిని అధిగమించింది. మార్కెట్ చరిత్రలో ఇంతటిస్థాయికి చేరుకోవడం ఇదేతొలిసారి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల పవనాలకు తోడు వడ్డీరేట్ల తగ్గింపునకు అమెరికా ఫెడరల్ మొగ్గుచూపే అవకాశం ఉన్నట్లు వచ్చిన సంకేతాలు మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. నష్టాల్లో ప్రారంభమైన సూచీలకు గ్లోబల్ మార్కెట్లు భారీగా లాభపడటంతో దేశీయ సూచీలు ఎగిశాయి. ఇంట్రాడేలో 160 పాయింట్లకు పైగా లాభపడి 83,152.41 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 90.88 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 83,079.66 వద్ద ముగిసింది.మరో సూచీ నిఫ్టీ సైతం లైఫ్టైం హై 25,400 పాయింట్ల పైన ముగిసింది. చివరకు 34.80 పాయింట్లు ఎగబాకి 25,418.55 వద్ద స్థిరపడింది. స్టాక్ మార్కెట్లు పాజిటివ్‌లోనే కదలాడుతున్నాయని, ఫెడ్ వడ్డీరేట్లను పావుశాతం తగ్గించే అవకాశాలుండటం సూచీల్లో జోష్ పెంచిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. అలాగే కూరగాయల ధరలు శాంతించడంతో ఆగస్టు నెలకుగాను టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోవడం కూడా కలిసొచ్చిందన్నారు.

## ట్రయంఫ్ సరికొత్త బైకులు

**ధరల శ్రేణి రూ.2.17-2.40 లక్షలు**




ప్రముఖ వాహన సంస్థ బజాజ్ ఆటో..ప్రీమియం మోటార్‌సైకిళ్ల బ్రాండ్ ట్రయంఫ్‌ను మరింత బలోపేతం చేయడానికి మరో రెండు మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. 400 సీసీ సెగ్మెంట్‌లో విడుదల చేసిన స్పీడ్ టీ4 మాడల్ ధర రూ.2.17 లక్షలుగాను, మై25 స్పీడ్ 400 మాడల్ ధర రూ.2.40 లక్షలుగా నిర్ణయించింది.ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. టక్స్టైలిష్, పనితీరు, టెక్నాలజీ పరంగా భారీ మార్పులు చేసిన సంస్థ..యువతను దృష్టిలో పెట్టుకొని ఈ బైకు వేగాన్ని మరింత పెంచినట్లు బజాజ్ ఆటో ప్రెసిడెంట్ ఉనిత్ సుమీత్ నారంగ్ తెలిపారు. ట్రయంఫ్ బ్రాండ్‌ను మరింత బలోపేతం చేయడానికి డీలర్ల సంఖ్యను ఈ ఏడాది చివరినాటికి 170కి, అలాగే వచ్చే ఏడాది 200కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు.బ్రిటన్‌కు చెందిన మోటార్‌సైకిల్ బ్రాండ్ ట్రయంఫ్‌తో గతేడాది జతకట్టిన విషయం తెలిసిందే. చిన్న స్థాయి నగరాలు, పట్టణాల్లో కూడా డీలర్లను నెలకొల్పనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం 75 నగరాల్లో 120 డీలర్లు ఉన్నారు.

## వే2న్యూస్ 117 కోట్ల సేకరణ





ప్రాంతీయ వార్తలు అందించే వే2న్యూస్ మరోసారి భారీ స్థాయిలో నిధులను సమీకరించింది. వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్ నుంచి 14 మిలియన్ డాలర్లు(రూ.117 కోట్లు) సేకరించినట్లు కంపెనీ ఫౌండర్, సీఈవో రాజు వనపాల తెలిపారు.వ్యాపారాన్ని విస్తరించడానికి, బ్రాండ్‌ను మరింత బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా ఈ నిధులను సేకరించినట్లు చెప్పారు. అలాగే వెంచర్ క్యాపిటలిస్ట్ శశి రెడ్డి కూడా పెట్టుబడులు పెట్టారు కూడా. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.

## రిలయన్స్ డిజిటల్‌లో ఐఫోన్ 16




రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో ఐఫోన్ 16 అన్ని రకాల మాడళ్లు లభిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని స్టోర్లతోపాటు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో కూడా ఈ ఫోన్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది. ఈ ఫోన్లను ముందస్తు బుకింగ్ చేసుకున్నవారికి రిఫండ్ రెండుసార్లు అందిస్తున్నట్లు వెల్లడించింది.గతేడాది వచ్చిన ముందస్తు బుకింగ్‌లతో పోలిస్తే ఈ సారి ఐఫోన్ 16కి విశేష స్పందన లభించిందని, రెండింతలు బుకింగ్‌లు వచ్చాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. పలు క్రెడిట్ కార్డులపై రాయితీ కూడా ఇస్తున్నట్లు తెలిపింది.

## నాలుగు నెలల కనిష్ఠానికి టోకు ధరల సూచీ



టోకు ధరల సూచీ శాంతించింది. వరుసగా రెండో నెల ఆగస్టులోనూ టోకు ధరల సూచీ నాలుగు నెలల కనిష్ఠ స్థాయి 1.31 శాతానికి పడిపోయింది. కూరగాయలు, ఆహార, చమురు ధరలు తగ్గుముఖం పట్టడం వల్లనే ధరల సూచీ తగ్గిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.జూలై నెలలో 2.04 శాతంగా ఉన్న ధరల సూచీ..ఏడాది క్రితం మైనస్ 0.46 శాతంగా ఉన్నది. ఆహారపదార్థాల ధరల సూచీ 3.11 శాతంగా ఉన్నది.

## 108-ఎంపీ కెమెరాతో మార్కెట్లోకి హెచ్ఎండీ స్మార్ట్ ఫోన్ స్కైలైన్ ఇవీ డిటైల్స్




నోకియా బ్రాండ్ స్మార్ట్‌ఫోన్లు తయారుచేసే ఫిన్లాండ్ సంస్థ హెచ్ఎండీ గ్లోబల్ తన సొంత బ్రాండ్ పేరిట స్మార్ట్ ఫోన్ ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. యూరప్ దేశాల్లో ఆవిష్కరించిన రెండు నెలల తర్వాత 'హెచ్ఎండీ స్కైలైన్' అనే పేరుతో ఆవిష్కరించిన ఈ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ప్రాసెసర్ తో పని చేస్తుంది. 12 జీబీ ర్యామ్, సెల్ఫ్ రిపేర్ కిట్ తోపాటు 4600 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. యూజర్లు డిస్ ప్లే, బ్యాటరీతోపాటు వివిధ విడి భాగాలను డిసెంబుల్ చేసి, రీ ప్లేస్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ మీద పని చేస్తుందీ స్మార్ట్ ఫోన్. 108 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరాతో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి.హెచ్ఎండీ స్కైలైన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.35,999 పలకుతుంది. నియాన్ పింక్, ట్విస్టెడ్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్‌తోపాటు హెచ్ఎండీ ఇండియా వెబ్‌సైట్, ప్రముఖ ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో లభ్యమవుతుంది. హెచ్ఎండీ స్కైలైన్ ఫోన్ 144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.55 అంగుళాల ఫుల్ హెచ్డీం (1800ఐ2400 పిక్సెల్స్) పోలెడ్ స్క్రీన్, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 ఔటాఫ్ బాక్స్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీతో క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ఎస్వోసీ కలిగి ఉంటుంది.హెచ్ఎండీ స్కైలైన్ ఫోన్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్) మద్దతుతో 108 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 50-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా, 13 మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. లెఫ్ట్ ఎడ్జ్ వైపు కస్టమ్ బటన్ ఉంటుంది. వేర్వేరు ఫంక్షనింగ్ ల కోసం కస్టమ్ బటన్ పని చేస్తుంది. 33వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 4600 ఎంఏహెచ్ కెపాసిటీ గల రీప్లేసబుల్ బ్యాటరీ ఉంటుంది. 15వాట్ల మ్యాగ్నటిక్ వైర్ లెస్, 5వాట్ల రివర్స్ వైర్ లెస్ చార్జింగ్ మద్దతు కలిగి ఉంటుందీ బ్యాటరీ. వై-ఫై 6ఈ, బ్లూటూత్ 5.2, జీపీఎస్, ఎన్ఎఫ్సీ, ఓటీజీ, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ కోసం చార్జర్ విడిగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ తో వస్తోందీ స్మార్ట్ ఫోన్.

## దేశ ఎగుమతి అధోగతి

**ఆగస్టులో 13 నెలల కనిష్ఠానికి క్షీణత**

**34.71 బిలియన్ డాలర్లకు పరిమితం**

**10 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు**

**రెండింతలైన బంగారం దిగుమతులు**



దేశీయ ఎగుమతులు దారుణంగా పడిపోయాయి. గత నెలలో ఏకంగా 9.3 శాతం క్షీణించాయి. గడిచిన 13 నెలల్లో ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఆగస్టులో ఆయా దేశాలకు భారత్ నుంచి జరిగిన ఎగుమతుల విలువ 34.71 బిలియన్ డాలర్లకే పరిమితమైంది. మరోవైపు వివిధ దేశాల నుంచి భారత్‌కు వచ్చిన దిగుమతుల విలువ 3.3 శాతం పెరిగి 64.36 బిలియన్ డాలర్లకు ఎగిసింది. ఇది రికార్డుస్థాయి కావడం గమనార్హం. దీంతోనే వాణిజ్య లోటు సైతం 10 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 29.65 బిలియన్ డాలర్లను తాకింది. ఈ మేరకు మంగళవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.


**వెల్లువలా పసిడి-వెండి**

ఆగస్టులో దేశంలోకి పసిడి, వెండి దిగుమతులు పెద్ద ఎత్తున జరిగాయి. వీటిలో బంగారం విలువ 10.06 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే నెలలో 4.93 బిలియన్ డాలర్లుగానే ఉన్నది. అలాగే వెండి దిగుమతులు 727 మిలియన్ డాలర్లకు ఎగిశాయి. నిరుడు 159 మిలియన్ డాలర్లే. దీంతో దేశీయ దిగుమతులు మొత్తంగా పెరగడానికి ఇవి దోహదం చేశాయి. నిజానికి దేశీయ దిగుమతుల్లో క్రూడాయిల్ వాటానే ఎక్కువ. దేశ ఇంధన అవసరాల్లో 80 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. కానీ పెట్రోలియం ధరలు తక్కువగా ఉండటంతో ముడి చమురు దిగుమతులు ఈ ఆగస్టులో 11 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి.క్రిందటి ఏడాది ఆగస్టుతో చూస్తే ఇది 32.38 తక్కువ. కానీ ఇదే స్థాయిలో బంగారం, వెండి దిగుమతులుండటం.. ఈసారి వాణిజ్య లోటును ఎగదోసింది. అయితే కస్టమ్స్ సుంకాల కోత, పండుగ సీజన్ డిమాండ్ వల్లే ఈ స్థాయిలో గోల్డ్, సిల్వర్ ఇంపోర్ట్స్ జరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అంటున్నది. కస్టమ్స్ సుంకాల తగ్గింపు.. స్మగ్లింగ్, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను తగ్గుముఖం పట్టేలా చేసిందని వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ చెప్తున్నారు. ఈ ఏడాది జూలైలో ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి దించిన సంగతి విదితమే.

**సరిహద్దుల్లో కుస్తీ..**

వాణిజ్యంలో దోస్తీ అన్నట్టుగా చైనాతో కేంద్ర ప్రభుత్వం వైఖరి సాగుతున్నది. గత నెల చైనాకు భారత్ నుంచి ఎగుమతులు 22.44 శాతం పతనమై 1 బిలియన్ డాలర్లకు పరిమితమైతే.. చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 15.55 శాతం పెరిగి 10.8 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్-ఆగస్టు మధ్య చైనాకు భారతీయ ఎగుమతులు గతంతో చూస్తే 8.3 శాతం దిగజారి 5.8 బిలియన్ డాలర్లుగానే ఉన్నాయి. కానీ చైనా నుంచి భారత్‌కు దిగుమతులు 10.96 శాతం ఎగబాకి 46.65 బిలియన్ డాలర్లను తాకాయి. దీంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య లోటు 35.85 బిలియన్ డాలర్లుగా ఉన్నది.2013-14 నుంచి 2017-18 వరకు అలాగే 2020-21లో భారత్‌కు చైనానే అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఇక అమెరికా, యూఏఈ, సింగపూర్, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్, నేపాల్, బెల్జియం, టర్కీ దేశాలకూ భారత్ నుంచి ఎగుమతులు గత నెల పడిపోయాయి. ఇదే సమయంలో యూఏఈ, స్విట్జర్లాండ్, కొరియా, జపాన్, థాయిలాండ్, వియత్నాం, తైవాన్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు పెరిగాయి. మొత్తానికి అంతర్జాతీయ ఆర్థిక మందగమనం, ఎర్ర సముద్రం సంక్షోభం.. భారతీ ఎగుమతుల్ని దెబ్బతీశాయని కేంద్రం తాజా పరిస్థితులను వెనకేసుకొస్తున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి భారత్‌కు దిగుమతులు పెరగడం.. దేశీయ తయారీ రంగాన్ని వెక్కిరిస్తోందని పలువురు ఆర్థిక నిపుణులు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## జియో దీపావళి ధమాకా ఆఫర్.. ఏడాదిపాటు ఇంటర్‌నెట్ ఫ్రీ




దసరా, దీపావళి పండుగలు వస్తున్న నేపథ్యంలో అనేక కంపెనీలు కస్టమర్లను ఆకర్షించేందుకు అనేక ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. ఈ క్రమంలోనే రిలయన్స్ జియో 'దీపావళి ధమాకా' ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులు సంవత్సరం పాటు ఉచిత కనెక్షన్‌ని పొందవచ్చు. దీని ద్వారా మీరు సంవత్సరం పాటు ఉచిత ఇంటర్నెట్‌ని ఆస్వాదించవచ్చు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 18 నుంచి నవంబర్ 3, 2024 వరకు మాత్రమే కొనుగోళ్లు చేసే కస్టమర్‌లకు అందుబాటులో ఉంటుంది. అయితే ఈ ఆఫర్ షరతులు ఏంటి, ఎలా తీసుకోవాలనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**12 నెలల పాటు**

ఈ ఆఫర్‌ను పొందేందుకు కొత్త కస్టమర్లు రిలయన్స్ డిజిటల్ లేదా స్టోర్‌ల నుంచి రూ. 20,000 కంటే ఎక్కువ విలువైన వస్తువులను కొనుగోలు చేయాలి లేదా కొత్త ఎయిర్‌ఫైబర్ కనెక్షన్ కోసం రూ. 2,222 మూడు నెలల అడ్వాన్స్ ప్లాన్ తీసుకోవాలి. ప్రస్తుతం ఉన్న జియో కస్టమర్లు దీపావళి ప్లాన్‌తో వన్ టైమ్ అడ్వాన్స్ రీఛార్జ్ చేయడం ద్వారా ఈ ఆఫర్‌ను పొందవచ్చు. ఈ ఆఫర్ కింద అర్హత కలిగిన కస్టమర్లు 12 నెలల పాటు ఉచిత సభ్యత్వాన్ని పొందుతారు. మీరు ఈ కూపన్‌ను 30 రోజుల్లోగా రీడీమ్ చేసుకోవాలి.

**కస్టమర్లకుజి**

అదే సమయంలో ఈ కూపన్‌లను రిలయన్స్ డిజిటల్, స్టోర్‌లు, స్టోర్‌లు డిజిటల్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో రూ. 15,000 కంటే ఎక్కువ కొనుగోలు చేసేటప్పుడు రీడీమ్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ద్వారా తమ కస్టమర్లకు దీపావళి షాపింగ్ సమయంలో మెరుగైన అనుభూతిని అందించాలనుకుంటున్నట్లు కంపెనీ తెలిపింది. అంతేకాకుండా డిజిటల్ కనెక్టివిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యమని వెల్లడించింది.ఈ ఆఫర్‌తో అనేక మంది కస్టమర్లు ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను పొందే అవకాశం ఉంది. అలాగే వినియోగదారులు ఆఫర్ కింద అందుబాటులో ఉన్న కూపన్‌లను నవంబర్ నుంచి అక్టోబర్ 2025 వరకు మాత్రమే ఉపయోగించుకోవాలి. గత నెల రిలయన్స్ ఇండస్ట్రీస్ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ఈ దీపావళి నుంచి జియో వినియోగదారులకు 100 వరకు ఉచిత క్లౌడ్ స్టోరేజీని అందించనున్నట్లు ప్రకటించారు.

## నాలుగున్నరేళ్లలో లక్షను రూ.29 లక్షలు చేసిన స్టాక్ ఏకంగా 2818 శాతం గ్రోత్

ప్రస్తుతం స్టా మార్కెట్ చాలా కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు మంచి రాబడులను అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన కంపెనీ రిలయన్స్ పవర్ కూడా దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు మంచి లాభాలను అందించింది. అంతేకాదు దీనిలో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులను ధనవంతులను చేసింది. అయితే ఎన్నేళ్లలో ధనవంతులయ్యేరనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. గత కొన్ని రోజులుగా రిలయన్స్ పవర్ షేర్లు రాకెట్ లా దూసుకుపోతున్నాయి. అనిల్ అంబానీ కంపెనీ పవర్ షేర్లు బుధవారం(సెప్టెంబర్ 18న) 5 శాతం పెరిగి రూ.32.98కి చేరాయి.రిలయన్స్ పవర్‌కి సంబంధించి పెద్ద అప్‌డేట్ వచ్చిన నేపథ్యంలో ఈ షేర్లు పుంజుకున్నాయి. రిలయన్స్ పవర్ విదర్భ ఇండస్ట్రీస్ పవర్ లిమిటెడ్ లేదా పవర్ జనరేషన్ కంపెనీకి గ్యారెంటర్‌గా తన ఆర్థిక బాధ్యతను పూర్తిగా నిర్వర్తించినట్లు సెప్టెంబర్ 17న ప్రకటించింది. ఈ నేపథ్యంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్‌కు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో ఎలాంటి అప్పులు లేవని స్పష్టం చేసింది. జూన్ 30, 2024 వరకు మొత్తం ప్రాతిపదికన కంపెనీ నికర విలువ రూ.11,155 కోట్లు అని కంపెనీ తెలిపింది. విదర్భ ఇండస్ట్రీస్ పవర్ లిమిటెడ్ తన అనుబంధ సంస్థ కాదని, రిలయన్స్ పవర్ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. %జఖీవీ% అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కంపెనీ అన్ని వివాదాలను పరిష్కరించుకున్నట్లు వెల్లడించింది.

**2818 శాతం పెరుగుదల**

దీంతో సెప్టెంబర్ 18, 2024న ఈ కంపెనీ షేర్లు రూ.32.98కి చేరుకున్నాయి. ఈ క్రమంలోనే గత నాలుగున్నరేళ్లలో రిలయన్స్ పవర్ షేర్లు 2818 శాతం పెరగడం విశేషం. అనిల్ అంబానీ కంపెనీ షేర్లు మార్చి 27, 2020న రూ.1.13గా ఉండేవి. కానీ ప్రస్తుతం సెప్టెంబర్ 18, 2024 నాటికి ఈ కంపెనీ షేరు ధర రూ.32.98కి చేరుకుంది. అంటే నాలుగున్నరేళ్లలోనే 2800 శాతానికిపైగా పుంజుకుంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి మార్చి 27, 2020న రిలయన్స్ పవర్ షేర్లలో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి, తన పెట్టుబడి మొత్తాన్ని అలాగే ఉంచినట్లయితే షేర్ల ప్రస్తుత ధర రూ.32.98 ప్రకారం రూ. 29.18 లక్షలు వచ్చాయని చెప్పవచ్చు.


**గరిష్టం**



రిలయన్స్ పవర్ షేర్లు 52 వారాల గరిష్ట స్థాయి రూ.38.07కి చేరుకోగా, కంపెనీ షేర్లు 52 వారాల కనిష్ట స్థాయి రూ.15.53గా ఉంది. గతేడాదితో పోలిస్తే 73 శాతం వృద్ధి నమోదైంది. సెప్టెంబర్ 18, 2023న ఈ కంపెనీ షేరు విలువ రూ. 19.07గా ఉండేది. ప్రస్తుతం రిలయన్స్ పవర్ షేర్ సెప్టెంబర్ 18, 2024న రూ.32.98కి చేరుకుంది. గత 6 నెలల్లో కంపెనీ షేర్లు 42 శాతం పెరిగాయి. ఈ కాలంలో కంపెనీ షేర్లు రూ.23.23 నుంచి రూ.33కి పెరిగాయి.

## 83,000పైకి సెన్సెక్స్

**25,400 ఎగువ స్థాయికి నిఫ్టీ .. సరికొత్త శిఖరాలకు సూచీలు**




ప్రామాణిక ఈక్విటీ సూచీలు సరికొత్త ఉన్నత శిఖరాలను చేరుకున్నాయి. మంగళవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 90.88 పాయింట్ల లాభంతో 83,079.66 వద్ద, నిఫ్టీ 34.80 పాయింట్ల వృద్ధితో 25,418.55 వద్ద ఆల్‌టైం రికార్డు ముగింపును నమోదు చేశాయి. అంతేకాదు, సెన్సెక్స్ 83,000, నిఫ్టీ 25,400 ఎగువన స్థిరపడటం కూడా ఇదే తొలిసారి. సూచీలు వరుసగా రెండో రోజు పాజిటివ్ జోన్‌లోనే కొనసాగినప్పటికీ, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై నిర్ణయాన్ని బుధవారం ప్రకటించనున్న నేపథ్యంలో పరిమిత శ్రేణిలో ట్రేడయ్యాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో సగం లాభపడ్డాయి. ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, ఎం అండ్ ఎం షేర్లు ఒక శాతానికి పైగా పెరిగాయి. కాగా, బీఎస్ఈలోని స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు 0.13 శాతం వరకు తగ్గాయి. రంగాలవారీ సూచీల్లో రియల్టీ, టెలికాం, యుటిలిటీస్, టెక్, ఆటో స్వల్పంగా లాభపడ్డాయి. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 10 పైసలు పెరిగి 83.76 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒకదశలో 0.25 శాతం తగ్గి 72.52 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.స్టాక్ ఎక్స్ఛేంజీల్లో సోమవారం లిస్టయిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్లు వరుసగా రెండో రోజు అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. తాజా సెషన్‌లో కంపెనీ షేరు ధర మరో 10 శాతం పెరిగి రూ.181.48కి చేరుకుంది. ఐపీఓ ధర రూ.70తో పోలిస్తే, మొదటి రెండ్రోజుల్లోనే షేరు 159 శాతం పుంజుకుంది.ఓలా ఎలక్ట్రిక్ షేరు ఇంట్రాడేలో 10 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ స్థాయి రూ.118.40 వద్దకు చేరుకుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com